29-11-1991 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 62 సంచిక 47 విడిప్రతి : రు 1.50లు

Regd No. H.N.L. 18

# జమీన్ రైతు

నాయుడు పేటలో
పూలమొక్కలకు
మై లేడీస్ నర్సరి
(బాలకృష్ణారెడ్డి లాడ్జి ఎదురుగా)
*In–door, Out–door & Desert Plants are availble*

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

## ముఖ్యమంత్రికి స్వపక్షీయుల సమస్య

ఉపఎన్నికల ఉద్రిక్తత అనిశ్చితి దుమదుమలు, రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలనుంచి అదృశ్యమై పోయాయి. వాటి స్థానంలో కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు చర్చకు వస్తున్నాయి. ఇంతకాలం ప్రత్యర్థుల వ్యూహాలు, వారి ఎత్తుగడలు, ఆగ్రహావేశాలతో సతమతమౌతుండిన ముఖ్యమంత్రికి ఇప్పుడు స్వపక్షీయులను సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

చెన్నారెడ్డిగారు దిగి పోతూ పోతూ నియమించిన కార్పొరేషన్ ఛైర్మన్ పదవీకాలం ఈనెలాఖరులో ముగియనున్నది. దాదాపు 41 కార్పొరేషన్లకు తాజాగా నియామకాలు చేయాలి. ఎవరో ఒకరు ఇద్దరు తప్ప తక్కిన వారందరూ ముఖ్యమంత్రికి సరిపడని వారే. అందువల్ల వీటన్నింటిలో తన అనుచరులను, ఆత్మీయులను నియమించుకునే అవకాశం ఏర్పడిందాయనకు. ఇదొకరకంగా అనుకూలం, ఇంకొకరకంగా తలనొప్పి. ఇంతకాలం తనను కనిపెట్టుకొని వుండిన వారికి ఏదో ఒక పదవి ఇవ్వాలనిపించు కోవచ్చు. అదే సమయంలో ఇచ్చిన వారి కంటే, ఇవ్వనంపిన వారు, లేదా ఇస్తాడని ఎదురు చూసేవారి సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఇచ్చిన వారి సంతోషం కంటే, ఇవ్వని వారి ఆగ్రహాన్ని తట్టుకోవడం కష్టం. అయితే ముఖ్యమంత్రులకు ఇవిమామూలే.

ఛైర్మన్ పదవులలో అధిక భాగం ఎమ్మెల్యేలకు ఇవ్వాలని జనార్దన రెడ్డి గారు తలపెడుతున్నారు. మంత్రి పదవుల సంఖ్యను పెంచడం ఇక అలవికానిపని. కనీసం కార్పొరేషన్లయినా వారికి ఇవ్వకుంటే అనవసరంగా అసమ్మతి వాదుల సంఖ్య పెంచినట్లవుతుంది. అందుకే అధిక భాగం వారికి కేటాయించాలనే ఉద్దేశ్యంతో వున్నారు. ప్రధాని శ్రీ పివి నరసింహారావు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు వినికిడి. మొన్నటి నంద్యాల పర్యటనలో ముఖ్యమంత్రి ఆయనతో ఈ విషయం ప్రస్తావించారు. తిరిగి ఢిల్లీలో అదే విషయం పై చర్చ జరపతలపెట్టారు కాని, ప్రధాని విదేశీ పర్యటనకు వెళ్ళినందువల్ల అది వీలుకాలేదు. ఆంధ్ర వ్యవహారాలు చూసే ఢిల్లీ పెద్దలు కొందరితో మాట్లాడి తిరిగి వచ్చేశారు. డిసెంబరు 3,4 తేదీలలో వీటిపై ఉత్తర్వులు పడవచ్చునని వినికిడి.

### రాజధాని రాజకీయం

### పిసిసి న్యూసెన్స్

ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ జనార్దన రెడ్డికి, పిసిసి న్యూసెన్స్ వుంది. హనుమంతరావుకి శక్తికి



మించిన కోరికలు, అర్హతకు మించిన ఆశలు వున్నాయి. తాను ముఖ్యమంత్రి

కొరవ 8 పేజీలో

### మువ్వల-పసలకు పదవులు

తాజాగా జరుగ నున్న కార్పొరేషన్ పదవుల పంపకంలో నెల్లూరుకు సంబంధించి ఎమ్మెల్యేలు శ్రీ మువ్వల వెంకట రత్నం నాయుడు, శ్రీ పసల పెంచలయ్యలకు అవకాశం లభించ వచ్చునని వార్త. వెంకటరత్నం నాయుడు గారికి చెన్నారెడ్డి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ పదవి ఇచ్చారు. అయితే ఆయన దాన్ని స్వీకరించలేదు. అదే కార్పొరేషన్ ఇప్పుడు తిరిగి లభించ

కొరవ 8 పేజీలో

## ఎన్టీఆర్‌కు చేటుకాలం

### ఎప్పుడో చచ్చిన బాబ్జి ఇప్పుడు దెయ్యమై పట్టుకున్నాడు!

తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్.టి. రామారావుకు ఏదో చెడ్డ కాలం వచ్చినట్లుంది. గత రెండేళ్ళనుంచి ఆయన రాజకీయ జీవితం సమస్తం కష్టాల మయంగా నడుస్తున్నది. ఉప ఎన్నికల అపజయ భారంతో అసలే కృంగిపోయి వున్న ఆయనపై మూలిగే నక్కమీద తాటి కాయలాగా బాబ్జి మృతిపై దర్యాప్తు జరిపిన జస్టిస్ శ్రీరాములు కమీషన్ నివేదిక పడింది. 1984 జనవరి నెలలో తెలుగు దేశం తొలివార్షికోత్సవం సందర్భంగా ఎన్ టి ఆర్ పై హత్యా ప్రయత్నం జరిగింది. మల్లెల బాబ్జి అనే యువకుడు తనపై దాడి చేసినట్లు, అయితే సమయానికి పోలీసులు అడ్డుపడడం వల్ల చేయి మాత్రం తెగినట్లు ఎన్టిఆర్ అప్పట్లో చెప్పాడు. ఆతర్వాత మూడేళ్ళకు బాబ్జి చనిపోయాడు. మొదటి నుంచి ఈ హత్యా ప్రయత్నం నాటకం అని అనుమానిస్తుండిన ప్రతిపక్షాలు బాబ్జి మరణంపై పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో రామారావుగారే దీనిపై న్యాయ విచారణకు ఆదేశించారు. ఆ విచారణ నివేదిక ఇప్పుడు బయటకు వచ్చింది. దీనిపై సమగ్రంగా దర్యాప్తు జరిపిన న్యాయమూర్తి ఎన్.టి.రామారావుపై హత్యా ప్రయత్నమనేది కేవలం నాటకమని, బాబ్జి ఆయన్ని గాయపరచాడన్నది కల్పన మాత్రమేనని, తనకు తానే చిన్నగాయం చేసుకొని కథ అల్లాడని వెల్లడించారు. ఇంతవరకైతే ఫర్వాలేదు. బాబ్జి మృతిపట్ల కూడా న్యాయమూర్తి సందేహాలు వ్యక్తం చేశాడు. బాబ్జి తనంత తానుగా చావలేదని, ఎవరో హత్య చేశారని పోలీసులు ఈ హత్యా నేరాన్ని తెలివిగా కప్పిపెట్టి, ఆత్మహత్యగా

కొరవ 8 పేజీలో

ప్రపంచ దేశాల వార్తా వినోదాలు
ఇక మీ టీ.వీ లోనే చూడండి




CONTACT:
AL-NAZZA
SATELLITE TV PEOPLE
15/116, Brindauanam,
Opp. Babu Cool Drinks,
Nellore - 524 001.
PHONE: 28678

బట్టతలమీద జుట్టు మొలవడం నిజమా?




నిజం అని నిరూపిస్తోంది
కామాక్షి తాయి
హెర్బల్ హేర్ టానిక్ స్పెషల్
స్వదేశీ మార్కెట్టులో విడుదలకు ముందే, విదేశీ ఆర్డర్లు పొందు తున్న ఏకైక ఆయుర్వేద ఔషధం! ప్రకృతి ప్రసాదించిన, వనమూలికల సమ్మేళనం. అన్ని వయస్సుల వారు వాడ తగ్గ సరిక్రొత్త రూపకల్పన!
ఆరుకోట్ల ఆంధ్రులకు గర్వకారణమైన ఈదివ్యౌషధాన్ని తయారు చేయు వారు
శ్రీ సాయి హెర్బల్ లేబరేటరీస్
717/90/ఆయుర్వేద రిజిష్ట్రర్డు ఆఫీసు
15/29 బృందావనం, నెల్లూరు - 524 001.

# పిసిసిపీడ పార్టీని నవ్వులపాల్జేస్తుంది!

ముఖ్యమంత్రికీ, పిసిసి చీఫ్‌కు మధ్య వచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది. ప్రధానమంత్రి ఇటీవలరాష్ట్ర పర్యటనలో పిసిసి అధ్యక్షుడు హనుమంతరావు ముఖ్యమంత్రిపై అక్కసంతా వెళ్ళగక్కాడు. చుట్టూరా జనం వున్నారని కూడా చూడకుండా సాక్షాత్తు ప్రధాని సమక్షంలో ముఖ్యమంత్రిపై అవాక్కులు చ వాక్కులు పేలాడు. ప్రభుత్వ పరంగా సంక్రమించిన అధికారాన్నీ సౌకర్యాల్నీ ముఖ్యమంత్రి ఒక్కడే అనుభవిస్తూ పార్టీ పెద్ద అయిన తనను నిర్లక్ష్యం చేస్తున్నాడన్నది హనుమంతరావు అక్కసు. ''ప్రభుత్వం కంటే పార్టీ గొప్పది. ప్రభుత్వాధినేత అయిన ముఖ్యమంత్రి కంటే పార్టీ పెద్ద అయిన పిసిసి అధ్యక్షుడే గొప్పవాడట''. అందుకే ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రికి లభించే సౌకర్యాలు, ఆదరణ తనకూ లభించి తీరాలన్నది హనుమంతరావు వాదన.

ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో ప్రచారసామగ్రి, అభ్యర్థులకు నిధుల పంపిణీ వంటి ''ముఖ్యమైన'' పనుల్లో ముఖ్యమంత్రి తనను అస్సలు పట్టించు కోలేదట. అందుకే సొంత కుంపటి వెలిగించు కొని ప్రచారంలో తాను కూడా పాల్గొన్నానని అన్పించుకున్నాడు. తనదురదృష్టమో, ముఖ్యమంత్రి అదృష్టమో కానీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించటంతో హనుమంతరావు కుంగిపోయాడు. ఎన్నికల విజయోత్సాహంతో ముఖ్యమంత్రికి తిరుగు లేకుండా పోతుందని భయపడి అదరా బాదరాగా విలేకరులను పిలిచి ''ఉపఎన్నికల్లో విజయం వెనుక ముఖ్యమంత్రి ప్రమేయంలేదని, అంతా పి.వి. చలవని'' సమర్థింపచూశాడు.

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన భారీవర్షాలు, వరదల పాలైన బాధితులను పరామర్శించడానికి ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో బయలుదేరుతున్నాడన్న సంగతి

*** హైదరాబాదు వార్తా కధనం ***

తెలుసుకొని తాను కూడా వస్తానని హనుమంతరావు ముఖ్యమంత్రికి కబురు పెట్టాడట. హెలికాప్టర్‌లో అప్పటికే ఖాళీ లేకపోవడంతో కుదరదని ముఖ్యమంత్రి ఇంటి నుంచి సమాధానం వచ్చేసరికి ఆగ్రహంతో ఊగిపోయాడు. హెలికాప్టర్‌లో వున్న నాలుగు సీట్లలో ముఖ్యమంత్రితో పాటు రెవెన్యూ మంత్రి, సి.ఎం. ప్రధాన అంగరక్షకుడు, సి.ఎం. కార్యదర్శి కూర్చున్నారు. వీళ్ళలో ఎవరిని దించాలి ? ఎవరిని వుంచాలి ? అదీగాక ప్రభుత్వాధినేతగా అధికారికంగా వెళ్తున్న తను పార్టీ అధ్యక్షుణ్ణి వెంటబెట్టుకు వెళితే ప్రతిపక్షాల నుంచి మాటవస్తుందన్ని, ముఖ్యమంత్రి భావించారు. హెలికాప్టర్‌లో బయలుదేరే ముందు పిసిసి అధ్యక్షుడుకి స్వయంగా ఫోన్ చేసి విషయమంతా వివరించారట. అప్పటి నుంచి హనుమంతరావు ముఖ్యమంత్రి మీద గుర్రుమంటూనే వున్నాడు.

ప్రధాని కర్నూలు జిల్లా పర్యటనలో అధికారులు గానీ, ముఖ్యమంత్రిగానీ తనను పట్టించుకోలేదని నానా రచ్చచేశాడు. బనగానపల్లి నుంచి నంద్యాలకు వెళ్లేటప్పుడు ప్రధాని కారులో సి.ఎం., కోట్ల విజయభాస్కర రెడ్డి కూర్చున్నారు. పిసిసి అధ్యక్షుడైన తనను కారులో ఎక్కించుకోలేదని అక్కడే రుసరుసలాడాడు. నంద్యాలలో విషయం తెలుసుకొన్న ముఖ్యమంత్రి స్వయంగా హనుమంతరావును పిలిచి ప్రధాని కారులో ఎక్కమన్నారు. అప్పటికే కోపంలో ఊగిపోతున్న హనుమంతరావు మంచీ మర్యాద లేకుండా చుట్టూ వేలమంది వున్నారని కూడా చూడకుండా ముఖ్యమంత్రిని ''పోరాపో ...'' అంటూ కసిరికొట్టాడు.'' నన్ను అవమానిస్తావురా ? చూస్తారా ? ఎంతకాలం చేస్తావో ....'' అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడాడు ముఖ్యమంత్రి మాత్రం ఆవేశపడకుండా హనుమంతరావు దగ్గరకు వెళ్ళి ,అనునయంగాపిలిచినా లాభం లేకుండా పోయింది. పక్కనే జిల్లా కలెక్టర్‌ను చూసి హనుమంతరావు మరింత పేట్రేగిపోయాడు ''చూడరా నీ కలెక్టర్‌కు ప్రోటోకాల్ కూడా తెలీదు. పిసిసి .అధ్యక్షుడికి కారు పెట్టాలన్న సంగతి కూడా తెలీదు. ఇలా వుంది నీ ప్రభుత్వం ...... పరిపాలన'' అంటూ ముఖ్యమంత్రిని ఎద్దేవా చేశాడు. వెంటనే ముఖ్యమంత్రి కోర్కెం చేసుకొని హనుమంతరావుకు కారు పెట్టించారు. అయినా హనుమంతరావు మాత్రం ఆకారులో ఎక్కకుండా మరో కారులో నంద్యాలకు జేరుకున్నాడు. ప్రోటోకాల్ ప్రకారం పిసిసి అధ్యక్షుడికి కారు పెట్టాల్సిన నిబంధన ఏది లేదని జిల్లా కలెక్టర్ సర్దిచెప్పబోకున్నా హనుమంతరావు సమాధాన పడలేదు.

నంద్యాల బహిరంగ సభకు ముందు హనుమంతరావును వేదిక పైకి తీసుకురమ్మని ముఖ్యమంత్రి అధికారులను పురమాయించారు. అయితే వేదిక పైకి వచ్చేందుకు హనుమంతరావు నిరాకరించారు. అయితే చాలామంది బతిమిలాడిన తర్వాత హనుమంతరావు వేదిక మీదకు వచ్చారట. తీరా చూస్తే వేదిక మీద మూడే కుర్చీలున్నాయి. ఒకదాంట్లో ప్రధాని, మరొకదాంట్లో సి.ఎం. ఇంకొక దాంట్లో కేంద్రమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి కూర్చుంటే తనకు ఖాళీ ఎక్కడుంటుందని వేదిక మీదనే గొడవపడ్డాడు. తనను పిలిచి మరీ అవమానిస్తున్నాడని అక్కడా సి.ఎం పై చిందులేశాడు. ఆ తర్వాత మరో కుర్చీ తెప్పించి వేశారు. ఇదంతా గమనించిన ప్రధాని అదే రోజు రాత్రి బసలో సిఎంను, పిసిసి అధ్యక్షుడ్ని పిలిచి మందలించారట. అది మొదలు ముఖ్యమంత్రి ఎక్కడకు వెళ్ళినా హనుమంతరావును పిలిచి మరీ పెద్దరికం కట్టబెట్టారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ప్రధానితో పాటు గ్రూప్ ఫోటో తీయించుకునే సమయంలో హనుమంతరావు లేకపోవడంతో వెంటనే అధికారులను పిలిచి హనుమంతరావును వెంటబెట్టుకు రమ్మని చెప్పారు. రాజ్‌భవన్‌లో వరదల సమీక్షా సమావేశంలో ప్రధాని పక్కనే వేదిక మీద హనుమంతరావుకు కుర్చీవేశారు.


**షాపురూము అమ్మబడును**

నెల్లూరు కాపువీధి మెయిన్ రోడ్డులో సెలక్షన్ కాంప్లెక్స్ ప్రక్కన గల 8/29 అడుగుల షాపురూము అమ్మబడును. వివరములకు అదే బిల్డింగ్ మిద్దెపై మధ్యాహ్నం 2.00 – 6.00 గంటల మధ్య సంప్రదించండి.



# శ్రీ నారాయణవనం రియల్ ఎస్టేట్

శ్రీ పద్మావతి కాలని, పొగతోట, నెల్లూరు.

ప్రథమ డ్రా **11.12.1991** బుధవారం

నెల్లూరుకు దగ్గరలో అందరికీ అందుబాటులో అతి తక్కువ ధరకు వాయిదాల పదతిలో ఇండ్ల ప్లాట్లు రూ. 200/– చొప్పున 25 నెలలు మొత్తము రూ. 5000/– మాత్రమే

మొత్తం ప్లాట్లు 2800 -- మొత్తం సభ్యులు 2800

మొదటి నెల బజాజ్ చేతక్, పన్నెండో నెల హీరో హోండా
ఇరవై అయిదో నెల బజాజ్ చేతక్

ప్రతి నెల డ్రాలో 3 ప్లాట్లు లక్కీ డ్రా
ముగ్గురు సభ్యులకు తీయబడును

1. పద్మావతి కాలని ప్లాట్లు పట్టణము కొత్తూరుకు ఉత్తరమున కలవు. 2. ప్లాట్లు విస్తీర్ణము 60 x 40 సైజు గల 33 1/3 అంకణముల ప్లాట్లు. వాస్తుకు అనుగుణంగా ప్రతి ప్లాటు కలదు. 3. విశాలమైన రోడ్లు మంచినీటి వసతి, విద్యుత్, టెలిఫోన్ మరియు దేవాలయము వసతి కలదు. 4. మా కాలనీకి పడమర వైపున సింహపురి పబ్లిక్ స్కూలు కలదు. 5. సోమశిలకు పోవు రహదారి వున్నందున బస్సు సౌకర్యము ఎల్లవేళలందు కలదు. 6. ప్లాటుకు దక్షిణవైపున 420 ఎకరములు విమానాశ్రయం కొరకు స్థల సేకరణ జరిగి యున్నది.

మంచి ఎత్తైన ప్రదేశంలో అన్ని వసతులు కల్గిన అన్ని వర్గాల వారికి అనుకూలమైన ఇండ్ల స్థలాలు మీకు ఇకపై నెల్లూరుకు చేరువలో లభించవు.

18.11.91 తేది సోమవారం శ్రీ షిర్డి సాయిబాబా మందిరము మరియు వృద్ధుల సంక్షేమ నిలయము నిర్మాణం ప్రారంభమైనది.

వివరములకు సంప్రదించండి :

*వేపూరు వెంకటరమణయ్య యాదవ్*, రిటైర్డ్ బి.డి.టి.,
శ్రీ ద్వారకా నిలయము, జిల్లాపరిషత్ కాలనీ, నెల్లూరు.

*బి. గంగాధర రెడ్డి*, మునిసిపల్ కౌన్సిలర్
మేనేజింగ్ పార్ట్‌నర్, పద్మావతి కాలని, పొగతోట, నెల్లూరు, ఫోన్: 27654

# పెద్దాస్పత్రికి అవినీతి చెద వదలగొట్టే చేవ ఎవరికీ లేదా ?

నెల్లూరు పెద్దాస్పత్రి అధ్వాన్న పరిస్థితి గురించి ఎంత వ్రాసినా ప్రతివారం వ్రాసినా తక్కువేనన్పిస్తున్నది. నాగరికతకు పేరు పడిన నగరంలో ముఖ్యమంత్రి సొంత జిల్లా కేంద్రంలో ఒక ప్రభుత్వ సంస్థ ఇంత దారుణంగా తయారుకావడం విచారకరం. గర్హనీయం కూడా ! పెద్దాస్పత్రి రోగులకు చికిత్స చేసే సంగతి దేవుడెరుగు ముందుగా ఆ ఆస్పత్రి అవినీతి రోగానికి తక్షణం ఆపరేషన్ చేసి నయం చేయడం అవసరం. పైనుంచి క్రింది వరకు, పెద్ద దొర వారి నుంచి పాకీ పని వారి వరకు, చెట్లను చెదలు ఆశించినట్లు పట్టి పీడించి పీల్చి పిప్పి చేస్తున్నారు. ఆస్పత్రిలో అడ్మిషన్ కావాలంటే లంచం, ఆపరేషన్ చేయాల్సివస్తే లంచం చేయి పట్టుకున్నా లంచం, చేయి వదిలిపెట్టినా లంచం గగ్గోలుగా, గంభీరంగా వుంది. ఆస్పత్రికి పోయే ప్రతి పేదవాడు నరకం చవిచూస్తున్నాడు. వికలాంగులకు ఇచ్చే సర్టిఫికెట్ కోసం ఒక పేద యువకుడు ఉన్నత స్థానంలో వున్న వారిని కలిస్తే పది వేలు తెమ్మన్నారట. అంత సొమ్ము ఇవ్వగల్గిన స్తోమతే వుంటే ఆ సర్టిఫికేటు ఎవరు తీసుకుంటారు ? స్వీపర్ పోస్ట్ ఇంటర్వ్యూకు వెళ్ళిన ఒక యువతిని 30 వేలు డిమాండు చేశారట.

ఈ విచ్చలవిడిని అదుపులో పెట్టగల వారెవరూ లేరా ? ఎమ్మెల్యేలు, మంత్రుల దృష్టికి ఈ దుర్మార్గం రాలేదా ?.

### 7 వ తరగతి కామన్ పరీక్షలు

1992 వ సంవత్సరం మార్చి నెలలో జరుగు 7 వ తరగతి కామన్ పరీక్షలకు హాజరుకాదలచిన విద్యార్థులు 9-12-91 తేది వరకు అపరాధ రుసుము లేకుండా, 23-12-91 వరకు రూ. 2 అపరాధ రుసుముతో ప్రభుత్వమువే గుర్తించబడిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెల్లించి పరీక్ష వ్రాయవచ్చు. రెగ్యులర్ విద్యార్థులకు పరీక్ష ఫీజు ఇరవై రూపాయలు. ప్రైవేటు విద్యార్థులకు ముప్పై రూపాయలు.

ప్రైవేటు అభ్యర్థులు దరఖాస్తు ఫారాలు జిల్లాలోని మండల విద్యాశాఖాధికారుల, జిల్లా విద్యాశాఖాధికారి నుండి పొందవచ్చును.

### 6,8,9 తరగతుల కామన్ పరీక్షలు

ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో 6,8,9 తరగతులకు నిర్వహించబడు కామన్ పరీక్షలకు హాజరుకాదలచిన ప్రైవేటు అభ్యర్థు

## సింహాపురి

లు 23.12.91 తేది వరకు యేరుసుము లేకుండా; రూ5/- అపరాధ రుసుముతో 4.1.92 వరకు దరఖాస్తులు పంపుకోవచ్చని కామన్ ఎక్జామినేషన్ బోర్డు సెక్రటరీ, నెల్లూరు దర్గామిట్ట జిల్లా ప్రజాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ .ఎ. రాధాకృష్ణారెడ్డి తెలుపుతున్నారు.

### వరద సహాయక చర్యలపై అఖిల పక్ష సమావేశం

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల మూలంగా అగచాట్లు పాలైనట్లు ఆకుపచ్చకార్డులున్న వారికి, వ్యవసాయ కార్మికులకు, ఇతర పేదలకు ఒక్కొక్క కుటుంబానికి ఇరవై కేజీల చొప్పున బియ్యం ఇప్పించవలసిందిగా 22 తేది ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని జక్కా వెంకయ్య ప్రతిపాదించగా సి.పి.ఐ. మండలాధ్యక్షులు, భారతీయ కిసాన్ సంఘ్ కరితరులు బలపరిచారు.

ముందుగా కలెక్టరుగారు వరదల మూలంగా జరిగిన నష్టాల్ని వివరించి జిల్లా యంత్రాంగం తీసుకున్న తక్షణ చర్యల్ని తెలియజేశారు. ప్రాథమికంగా తయారైన లెక్కల ప్రకారం 81 కోట్ల వరకూ నష్టం సంభవించినట్లు తెలియజేశారు.

జక్కా వెంకయ్య తెగిపోయిన చెరువులలో ఉన్న నీళ్ళను రక్షించుకునేందుకు రింగ్ బండ్స్ వేయాలన్నారు. సోమశిల రిజర్వాయరు నుండి నీళ్లు వదిలినప్పుడు ముందు హెచ్చరిక చేయలేదన్నారు. చెమ్ముతో గోడలు యింకా పడిపోతున్నాయని, మరోసారి ఇండ్ల ఎన్యూమరేషన్ చేయించాలని కోరారు.

శ్రీ యస్. చంద్రశేఖర రెడ్డి చెరువుల రిపేర్లను సర్పంచులకు అప్పగించాలేగాని నామినేషన్ పద్ధతిన ఇవ్వకూడదని కోరారు.

ఆనం సంజీవ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇటీవల నెల్లూరు వచ్చినప్పుడు ఇండ్ల ఎన్యూమరేషన్ విషయంలో జోక్యం చేసికోవలదని అధికార పార్టీ నాయకులను కోరినట్లు వివరణ ఇచ్చారు.

కొరవ 10 పేజీలో

# నిత్యవేగి : విశ్వనాథ

ఈ అరుదైన చిత్రమైన పదబంధాన్ని సృష్టించి దాన్ని తన స్వభావానికి, తన రచనా స్వభావానికీ అన్వయించి చెప్పారు విశ్వనాథ సత్యనారాయణ గారు, తమ రామాయణ కల్పవృక్ష అవతారికలో. దీర్ఘ సమాసాలకు పేరొందిన విశ్వనాథ ఇంత చిన్న సమాసంలో తన్ను, తన సృజననూ ఇరికించివేశారు. మనుష్యలోకంలోనూ, కవిలోకంలోనూ కొందరు స్వభావోక్తి ప్రియులు; ఇంకొందరు అతిశయోక్తి ప్రియులు, కవి సమ్రాట్టుగా విఖ్యాతి చెందిన విశ్వనాథ రెండింటా ఆరితేరినవారు. కాని ఇక్కడ వారు స్వవిషయం తనుక స్వభావోక్తిలోనే చెప్పారు, తాను 'నిత్యవేగి' నని.

"నా వంటి బ్రాహ్మీమయమూర్తిని శిష్యుడిగా పొందగలిగిన భాగ్యం మా గురువు చెళ్ళపిళ్ళ వారికే దక్కిందిగాని అల నన్నయ్యకు దక్కెనటా ? తిక్కనకు దక్కెనటా ? " అని విశ్వనాథ పద్యంలో సవాలు చేయడం కొందరికి కవితయంగా తోచినా నా కంటికది స్వభావోక్తిగా గోచరించింది. అంతటి ధిషణ వున్న ఆ మనిషి అలా చెబితేనే సహజం. మరోలా చెపితేనే విడ్డూరం.

**కవుల పలుకులు**
**+**
**రసిక్**

ఇంతకూ "నిత్యవేగి" అని తన్ను వర్ణించుకోవడంలో విశ్వనాథ ఉద్దేశ్యం, తన భావాలు సవ్యసాచి శర పరంపరల్లా దూసుకు పోతూ వుంటాయని. ఒకటి పుట్టి అది పెరిగి

కొరవ 10 పేజీలో

# బ్రతికిన కోళ్ళనైనా జాగ్రత్తగా కాపాడుకోండి!

మొన్నటి జడివానకు కోళ్ళఫారాలు బాగా దెబ్బ తిన్నాయి. అసలుకే మునిగిన వాటిని ఎవరు ఏమి చేయలేరు. కనీసం వున్నవాటినైనా బ్రతికించుకొని, గ్రుడ్ల ఉత్పత్తి పెంచుకొనేందుకు ఆం. ప్ర. రాష్ట్ర మీట్ అండ్ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ డా. జి. వేణుగోపాలరెడ్డి కొన్ని సూచనలు ఇస్తున్నారు చదవండి.

చచ్చిపోయిన కోళ్ళను దూరంగా తీసుకొనిపోయి పూడ్చిపెట్టడం కాని కాల్చివేయడం కాని చేయాలి. పూడ్చేటప్పుడు సున్నం, ఉప్పు చల్లితే మంచిది. క్లోరిన్ మాత్రలు కాని అసిఫోర్ కాని, బ్లీచింగ్ పౌడరు వంద లీటర్ల నీళ్ళకు రెండు గ్రాముల చొప్పున కలిపికాని కోళ్ళకు నీళ్లుపెట్టాలి.

షెడ్డులో తడిచిన లిట్టర్ వుంచకూడదు. కొత్త వరిపొట్టు వేసి

కొరవ 10 పేజీలో

# ఉత్తర క్రియలు



మా తండ్రి

## పులిమి దశరథరామరెడ్డి గారు

(బుజ్జిరెడ్డి గారు)

యడ్లవారివీధి, నెల్లూరు.

23.11.1991 తేది శనివారం స్వర్గస్తులైనారు. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఉత్తరక్రియలు 7.12.1991 తేది శనివారం పెద్దకర్మ నెల్లూరు టౌను, యడ్లవారివీధిలోని మా స్వగృహామునందు జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతున్నాము.

కుమారులు — కోడళ్ళు

పులిమి సుధాకరరెడ్డి — సునీత
లెక్చరర్, ఎన్‌బికెఆర్ కాలేజీ, విద్యానగర్

పులిమి రత్నాకరరెడ్డి — శైలజ
మున్సిపల్ కౌన్సిలర్

కుమార్తె — అల్లుడు
ఊరుమిండి సుభాషిణి — వెంకట్రామరెడ్డి (కెమిస్ట్) NTS
మరియు మనుమలు, మనుమరాండ్రు

# నెల్లూరు నలుచెరగుల్లో
## విమర్శకుడు

### చింతామోహన్

కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రి. ఎంత పెద్ద పదవిలో వున్నా అహంకారం, అతిశయం దగ్గరకు చేరనివ్వని సంస్కార వంతుడైన నాయకుడు శ్రీ చింతామోహన్ ఈ రోజు (29తేది) వరద బాధితుల పరామర్శ కోసం నెల్లూరు జిల్లాకు వచ్చారు. తడ, సత్యవేడు, సూళ్ళూరుపేట, చిట్టమూరు, నాయుడుపేటలలో పర్యటిస్తున్నారు.

### ఎన్టీ ఆర్ పర్యటనా ప్రహసనం

తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్.టి. రామారావు వరద పర్యటన పట్టి ప్రహసనంగా జరిగిపోయింది. 27తేది ఉదయం నుంచి సాయంత్రం వరకు సూళ్ళూరు పేట నుంచి నెల్లూరు వరకు జెట్ స్పీడుతో ప్రయాణించి వరద బాధితులను పరామర్శిచా నన్పించు కొని తిరుగు ముఖం పట్టాడాయన.

రూపొందించిన కార్యక్రమం ప్రకారం ఆయన కావలి వరకు పర్యటించ వలసి వుంది. కాని ఎందువల్లనో మనను మార్చుకొని నెల్లూరులోనే రైలెక్కేశారు. ఒక్క నిడిముసలి తప్ప, జాతీయ రహదారి దాటి ప్రక్కకు వెళ్ళలేదు. ఒక్క సూళ్ళూరు పేటలో తప్ప ఇంకెక్కడా నోరువిప్పి మాట్లాడలేదు. పడుతూ లేస్తూ గంటకు పైగా ప్రయాణించి నిడిముసలిదాక వెళ్లిన వాడు పట్టుమని పది సెకండ్లు కూడా నిల్వలేదు. అంతా స్పీడే! కనీసం గూడూరు, నెల్లూరు వంటి టౌన్‌లలో కూడా మైకు ముట్టలేదు. కారుదిగడం, నమస్కారం పెట్టడం, తిరిగి కారెక్కడం, తుర్రుమనడం ఇదే ఆయన వరద పర్యటన.

ఎన్టీ ఆర్ పర్యటన గురించి ఎంత ప్రచారం చేసినా ఏ టౌన్‌లోనూ జనం చేరక పోవడం గమనార్హం. నెల్లూరులో కూడా ఆయన కార్లబారు మామూలు ట్రాఫిక్‌లో కలిసి పోయింది. రోడ్ల ప్రక్క నిలబడిన వాడు లేడు, ఆత్రుతగా ఎదురు చూసిన వాడూ లేడు. అది గమనించే కాబోలు ఆయన ఎక్కడా ఆగ కుండా స్పీడుగా వెళ్ళిపోయాడు. ఎంతటి వాడికి ఎంతటి గతి పట్టింది?




### కొత్త డి.ఎస్.పి

నెల్లూరు కొత్త డి.ఎస్.పి. గా శ్రీ మురళి నియమితులైనారు. మురళి నెల్లూరుకు పాత కాపే. సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసి, కరుకైన అధికారిగా, తొందర పాటు తనం కల్గిన వ్యక్తిగా సుపరిచితుడే! ఏది నిర్వహణలో తరచు వివాదాంకు లోను కావడం, అధికారంలో లేని రాజకీయ వాదులను ఆటలాడించడంలో మురళికి పెద్ద పేరుంది. ఆయన దగ్గర రౌడీలు, పోకిరీల దౌర్జన్యాలు మాత్రం చెల్లవు.

మురళిని ఏరి కోరి నెల్లూరుకు తెస్తున్నారు; ఫలితమెట్లా వుంటుందో వేచి చూద్దాం!

---

### వివాదానికి స్వస్తి

బార్ రూం విషయంలో 'జమీన్‌రైతు'లో వచ్చిన విమర్శలు తమని నొప్పించినా అవి దురుద్దేశ్యంతో వ్రాసినవి కావని నెల్లూరు న్యాయ వాద మిత్రులు గ్రహించారని తెలియడం సంతోషం. అది వారి సదవగాహనను న్యాయ దృష్టిని, సంస్కారాన్ని చాటు తుంది. ఈ అనవసర వివాదానికి ఇంతటితో స్వస్తి చెబుదాం.

—మేనేజింగ్ ఎడిటర్, జ.రై

---

### పెదబ్బ్యాడి రెవిన్యూ వివాదం

నెల్లూరు పెదబ్య్యాడి ఇంజనీర్లకు, రెవిన్యూ అధికారులకు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్నట్లు వినికిడి. నెల్లూరు రూరల్ మండలాధ్యక్షుడు శ్రీ టి. రమణయ్యకు ఒక ఇంజనీరుకు మధ్య జరిగిన స్వల్ప వాగ్వివాదం క్రమంగా పెరిగి పెద్దదై రెండు శాఖల మధ్య ఘర్షణగా రూపాంతరం చెందిందంటున్నారు.

వరద వంటి విపత్తు తో జిల్లా సతమతమౌ తున్న సమయంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం బదులు సంఘర్షణ జరగడం మంచిది కాదు. తప్పు ఎవరిదైనా సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించు కోవడం మంచిది.


### రంగధామ్ సజీవుడే !

కావలికి చెందిన ఎబివిపి నాయకుడు శ్రీ రంగధామ్ బాంబు దాడిలో మరణించి నట్లు గత వారం వ్రాశాము. కాని, ఆయన మృతి చెంద లేదు. సజీవంగా, నెల్లూరు జయభారతి ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు. జరిగిన పొరపాటుకు క్షమించమని కోరుతున్నాము.

### అండమాన్ దీవులకు జె.కె,రెడ్డి

ఒకప్పుడుఅండమాన్ దీవులకు పోవడమంటే అదే ఆఖరి శిక్ష ఇప్పుడది విహార యాత్ర స్థలమై పోయింది. నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ జె.కె. రెడ్డి పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్ హోదాలో అండమాన్ దీవులకు (జైలుకి కాదు లెండి!) వెళ్ళారు

### కెనడాకు వెళ్ళిన విడవలూరు మేధావి!



విడవలూరుకు చెందిన డాక్టర్ మడపర్తి బాల బ్రహ్మానందంను కెనడా ప్రభుత్వం "ఇమేజ్ ప్రాసెసింగ్" అనే అధునాతన ఎలక్ట్రానిక్ రంగంలో పరిశోధన జరపడానికి తమ దేశానికి ఆహ్వానించింది. ఆయన అక్కడే అట్టావ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసర్చ్ కొనసాగిస్తారు.

బ్రహ్మానందం ఎలక్ట్రానిక్స్ రంగంలో పేరుపొందిన నిపుణుడు. ఖరగ్‌పూర్ ఐఐటిలో ఎంటెక్, పిహెచ్‌డి చేసి, అదే ఇన్స్‌టిట్యూట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈ మధ్య లండన్‌లోని ఇంపీరియల్ కాలేజిలో మరికొన్ని పరిశోధనలు జరిపాడు. నోబుల్ బహుమతి గ్రహీతయున్న కాలేజి ఇది.

కొరవ 7 పేజీలో

---

# స్మృత్యంజలి

మా అభివృద్ధికి కారకులు
నిరంతరం మా హృదయాలలో
నిలిచిపోయిన

## ఊతముక్కల రామిరెడ్డిగారు

బుచ్చిరెడ్డిపాళెం

**పంచమ వర్ధంతి 25-11-91 తేది**



జననం : 1898 మరణం : 1986

వారికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ,
— కుటుంబ సభ్యులు

సినిమా సినిమా సినిమా

# శాకాహార చిత్రాలు తీస్తే చూసే ప్రేక్షకులెవరు?

దేశ వ్యాప్తంగా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థలు ఫిర్యాదులు చేసినందువల్ల సినిమా పోస్టర్లలో, పత్రికలలో, ఆఖరికి స్టిక్కర్లలో కూడా వస్తున్న సినిమా ప్రకటనలకు ఆంధ్ర ప్రదేశ్ చలన చిత్ర వాణిజ్య మండలి ఆధ్వర్యంలోని పబ్లిసిటీ క్లియరెన్స్ కమిటీ నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవలసి ఉంటుందని వాణిజ్యమండలి అధ్యక్షుడు జి. హనుమంతరావు తెలియజేశారు.

మరో వంక సెన్సార్ నిబంధనలు మరింత కఠినతరం చేయబడ్డాయి. మానభంగం వంటి అత్యాచారాలను సూచన ప్రాయంగానే చిత్రీకరించాలి. హాస్యం పేరుతో వికలాంగులను, మనో వైకల్యం గల వారిని అపహాస్యం చేసేలా చూపకూడదు. అసలు ద్వంద్వార్థ మాటల ప్రయోగాన్ని అనుమతించ కూడదని నిబంధనలు కఠిన తరం చేయబడ్డాయి.

యదార్థగాథలతో ప్రతి చిత్రంలోనూ సరికొత్త ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. చక్కని ప్లానింగ్‌తో చిత్రాలు నిర్మించడంలో తనకు తానే సాటి అనిపించుకున్న రామోజీరావును మార్గ దర్శకంగా తీసుకోవాలి ఇతర నిర్మాతలు. "ఐతే, ఇటుపైన శాఖాహార చిత్రాలనే తయారు చేయాలన్న మాట. అలా తీస్తే ఎవరు చూస్తారు ?" అని ఒక దర్శక నిర్మాత వ్యాఖ్య.

మరి, రామోజీరావులాంటి నిర్మాతలు మాస్ మసాలా చిత్రాలు తీయడం లేదే ? ఆయన చిత్రాలలో పేరు మోసిన తారలు కూడా ఉండరు. ఆయన

## భాను పురాణం

తెలుగు హీరోల మీద భానుప్రియ కోపంగా ఉంది. "వీళ్ళకేమో హిందీ హీరోయిన్‌లే కావాలి. హిందీ హీరోలేమో మా చెల్లెలు శాంతిప్రియను బుక్ చేయమని నిర్మాతలకు సూచిస్తున్నారు! నేను విజయశాంత్, భాగ్యరాజ్, సత్యరాజ్ లాంటి అగ్రశ్రేణి తమిళ హీరోల సరసన నటిస్తున్నాను. తెలుగు హీరోలేమో నన్ను నటు మరిచిపోయారు. వీళ్ళ సరసన నటించే హిందీ హీరోయిన్‌లకు భాష తెలియనందువల్ల ఎంత ఫిలిమ్ వృధా అవుతోందో. పైగా, ఆ హిందీ హీరోయిన్‌లు నటించిన చిత్రాలు ఎన్ని హిట్ అయ్యాయో చెప్పమనండి" అంది. భానుప్రియ చెప్పినదాంట్లో కొంత నిజం లేక పోలేదు. ఇటీవల ఒక నిర్మాత ఆమెను బుక్ చేయదలిచానని చెప్తే, హీరో "ఏమిటి ? నా పక్కన 35 ఏళ్ళ స్త్రీ హీరోయినా ?" అన్నాడట. అది తెలిసి భానుప్రియ మరింత బాధపడిందట". నేనింకా మూడు పదులలోకి అడుగెట్టలేదు. ఆ హీరో దృష్టిలో నా వయస్సు ముప్పయ్యయిందా ? అలాగే అనుకుందాం. ఓల్డ్ ఈస్ గోల్డ్ అని ఆ హీరో తెలుసుకుంటే చాలు" అంది భానుప్రియ.

# తెరపై కన్పించగానే బిరుదులు మేటినటి వాణిశ్రీ వ్యథ!

"ఆ రోజులు స్వర్ణయుగంగా పేర్కొనాలి. తక్కువ కాలంలో ఎన్నో విభిన్నపాత్రలు ధరించాను. ఇప్పుడు చిత్ర నిర్మాణంలో 'స్పీడు' మాత్రం కనిపిస్తోంది. అంతా యాంత్రికం అయిపోయింది. స్వంతంగా డైలాగ్‌లు చెప్పలేనివారికి అవార్డులు ఇస్తున్నారు. సరిగ్గా ఆడని చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకుంటున్నారు. ఎస్.వి. రంగారావు, కన్నాంబ, సావిత్రి లాంటి ఆర్టిస్టులు ఇప్పుడు ఏరి ? వాళ్ళకు ఏ అవార్డులు, బిరుదులు లేవే ! ఇప్పుడు రెండు మూడు చిత్రాలలో నటించిన వారికే బిరుదులు తగిలించేస్తున్నారు. ఇలాంటి బిరుదులకు ఏం విలువ వుంటుంది" అని ఇటీవల వాణిశ్రీ వ్యథ చెందారు.

ఆ రోజుల్లో చిత్ర నిర్మాణం ఒక యజ్ఞంలా వుండేది. చిత్రం విజయవంతమవ్వాలని ప్రతి ఒక్కరూ ఎంతగానో కృషి చేసేవారు. అందరూ ఆత్మబంధువుల్లా మసలుకొనేవారు. ఇప్పుడు ఆ ఆత్మీయత మృగ్యం. అంతా "డబ్బు" కోసమే తపన. సినిమా అనేది కళాత్మకమైన వ్యాపారం. చిత్త శుద్ధితో చేసే కృషికి ప్రజల ఆదరణ తప్పకుండా ఉంటుంది. కానీ, మసిపూసి మారేడుకాయ చేసే తత్వమే ఇప్పటి నిర్మాతల్లో కనిపిస్తోంది. అందువల్లే చవకబారు చిత్రాలు తయారవుతున్నాయి. వాటి ప్రభావం సమాజం మీద అంతో ఇంతో పడుతోంది. ఇది అందరికీ తెలిసిన సత్యమే. కాని, దీన్ని నేడు ఎవరు పట్టించుకుంటారు ? నేడు సినిమాలకు ప్రాధాన్యత ఇచ్చే దిన పత్రికలు చవకబారు చిత్రాలను ఏ మాత్రం విమర్శించడం లేదు. అటువంటప్పుడు దినపత్రికలలో "చిత్ర సమీక్ష" లు ఎందుకు.

## రామోజీ కొత్తచిత్రంలో అంతానవ్వే!

చెరుకూరి రామోజీరావు నిర్మించే 35 వ చిత్రం హాస్య ప్రధానమైనది. బాధ్యతారహితంగా తిరిగే యువకుడుగా సురేష్, అతడిని కంట్రోల్ చేసి సన్మార్గంలో పెట్టడానికి ఎన్ని త్యాగాలైనా చేసేందుకు వెనుకాడని యువతిగా బొంబాయి తార డాలీ

కారవ 10 పేజీలో



విజయలక్ష్మి ఆర్ట్ మూవీస్ చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి

# రాజకీయాలా వద్దుబాబోయ్, వద్దు!

"ప్రజలకు చిత్తశుద్ధితో నా వంతు సేవ చేయడానికి రాజకీయాలలో ప్రవేశించాను. అయితే, రాజకీయరంగమంతా అధికారం కోసం, పదవి కోసం జరిగే కుట్రలు, కుతంత్రాలతో నిండిపోయింది. మా కుటుంబ సభ్యులను అప్రతిష్టపాలు చేయడానికి బోఫోర్స్ ముడుపుల వ్యవహారంలో వి.పి. సింగ్ ప్రభుత్వం ఇరికించింది. ఒంటరి పోరాటం జరిపి, ఆ రొంపిలోనుంచి బయట పడ్డాను. ఇక రాజకీయరంగానికి ఓ నమస్కారం. ఇప్పుడు నడి వయస్కుడినయ్యాను. ఈ వయసుకు తగ్గ ప్రధాన కేరక్టర్ రోల్స్‌లోనే ఇటుపైన కనిపిస్తాను" అన్నారు అమితాబ్‌బచ్చన్. తన ఆప్తమిత్రుడు రాజీవ్ గాంధీ అకాల మరణానికి సంతాపంగా ఈ ఏడు అమితాబ్ కుటుంబం దీపావళి పండుగ జరుపుకోలేదట.

## తెలుగు వారికి దూరమవుతున్న ఇళయరాజా


ఇళయరాజా సంగీతమిచ్చిన చిత్రమంటే ఏ భాషలోనైనా కేసెట్ను విపరీతంగా అమ్ముడుపోతాయి. ఆయన గళంలో పలు తెలుగు చిత్రాలకు సంగీతమిచ్చి ఆ చిత్రాల విజయాలకు తోడ్పడ్డారు. ముఖ్యంగా రీ రికార్డింగ్ విషయంలో ఈయనెంతో శ్రద్ధ వహిస్తారు. ఆ మధ్య ఒక తెలుగు చిత్రాన్ని చూస్తున్నప్పుడు ఈయనకు ఎంత బోర్ కొట్టిందంటే, "ఈ చిత్రానికి నేనేం నేపథ్య సంగీతం సమకూర్చేది ? అసలు ఈ చిత్రం ఇలా తయారవుతుందని తెలిస్తే, మ్యూజిక్ డైరక్టర్ ఒప్పుకునే వాడ్ని కాను," అన్నాడట. ఇటీవల ఒక డైరక్టర్ ఈయన్ని కలిస్తే, "ముందు మీ షూటింగ్ పూర్తి చేసి చూపించండి చిత్రం నాకు నచ్చితే, ఆ తర్వాత ఏవి పాటలు ఎక్కడుంటే బావుంటుందో సూచించి, ఆ ప్రకారం సాంగ్స్ రికార్డ్ చేద్దాం" అన్నారట. ఇళయరాజాకు క్వాలిటీ ముఖ్యం. చిత్రం బాగుంటేనే తన సంగీతం రాణిస్తుందని ఈయన నమ్మిక. తెలుగు చిత్ర నిర్మాతల విషయంలో ఈయనెంతో జాగరూకత వహిస్తున్నారట.

## తమిళ చిత్రంలో జయప్రద

"ఏప్పైజాతి" [ పేదరికం ] అనే తమిళ చిత్రంలో జయప్రద నటిస్తోంది" చాలా కాలం తర్వాత ఈ తమిళ చిత్రంలో నటిస్తున్నాను. తమిళ దర్శక నిర్మాతలు ఎంపిక చేసే ఇతివృత్తం ఎంతో వెరైటీగా ఉంటుంది. ఈ కథ, ఇందులో నా పాత్ర బాగా నచ్చాయి. అందుకే ఒప్పుకున్నాను, " అంది జయప్రద. ఈ చిత్రంలో

కారవ 10 పేజీలో



## చైత్రయాత్ర కాక, తీర్థయాత్రగా వుంది.

# చైత్రయాత్ర

పోలీసుస్టేషన్లు ఎక్కువయ్యే కొద్దీ, దొంగతనాలు ఎక్కువవుతున్నాయన్న మాట అనోటా ఈ నోటా తరుచూ వినిపిస్తూనే వుంది. అదేమిటి. దోపిడీలు, దొంగతనాలు అక్రమాలు, అన్యాయాలు అరికట్టడానికే కదా పోలీసు స్టేషన్లు పెట్టడం. అలాంటప్పుడు దొంగతనాలు ఎక్కువ కావటమేమిటన్న ఆశ్చర్యం కొందరిలో కలగవచ్చు. మనం తరచు పత్రికల్లో చదువుతుంటాము. ఏ పోలీసు స్టేషను పరిధిలో ఐన్నా దోపిడి జరిగితే ఆ దోపిడి సుతావదివేల రూపాయలు మూటగట్టి ఆ పోలీసు స్టేషన్లో పడేసి పోవాలట. పత్రికల్లో వచ్చిన మరో విషయమేమంటే జైలు శిక్ష అనుభవిస్తున్న నేరస్థులను ఇంటర్వ్యూ చేయగా తమ చేత దొంగతనాలను కొంతమంది పోలీసు అధికారులే చేయించినట్లు చాలామంది చెప్పారట.

రక్షకులే భక్షకులుగా మారుతున్న ఈ అంశం నేపధ్యంలో, రాజకీయ నాయకుల అండన పెరిగే రౌడీ దొంగల ఆగడాలను కొంత అనుబంధంగా చేర్చి, ఈ చిత్రదర్శకుడు ఉప్పలపాటి నారాయణరావు కథ అల్లి ''చైత్రయాత్ర'' చిత్రం రూపొందించాడు. పెరిగే వాతావరణాన్ని బట్టే దొంగ కొడుకు దొరగా మారవచ్చు'' సంస్కరణల వల్ల గజదొంగ నిజమైన మనిషిగా మారవచ్చు నన్న విషయాలు గూడా రుజువు చెయ్యబడ్డాయి ఈ చిత్రంలో

కథగాని, ఈ కథకు ఊతగా నిల్చిన ఇతర అంశాలుగాని అన్నీ పాతవే. ఈ పాత అంశాలకు, ఇందులోని పాతరకం పాత్రలకు కొన్ని మెరుగులు దిద్ది కొత్త మెరుగులతో చూపాలని దర్శకుడు గట్టి ప్రయత్నం చేశాడు. కొంతవరకు సఫలీకృతుడయ్యాడు. దర్శకుని నేర్పరితనం చిత్రంలో కొన్ని చోట్ల చకచకా సాగింది. చాలా చోట్ల చతికిలబడింది. తనికెళ్ళ భరణి వ్రాసిన మాటల్లోని చాతుర్యం చిత్రం లో అక్కడక్కడా ఏర్పడ్డ స్తబ్దతను సరిదిద్దినా మొత్తం మీద పటుత్వం లోపించింది. చిత్రంలో హీరో పేరు తేజ పీడిత ప్రజల్లో చైతన్యం సాధించే చురుకైన యువకుడు.

హీరోయిన్ పేరు అరుణ విప్లవ వంశంలో పుట్టి విప్లవ భావాలతో పెరిగి, విప్లవాన్ని ఊపిరిగా నిలుపుకున్న వీరవనిత ఈమె. ఇక చిత్రం పేరు ''చైత్రయాత్ర'' విప్లవాన్ని ఉగ్రమార్గంలో ఉరకలెత్తించే వాడి, వేడి ఈ పేర్లలో కనిపిస్తూవుంది. మానవతకు మనుగడ కల్పించే అభ్యుదయ స్వరం ఈ పేర్లలో కనిపిస్తోంది కాని ఈ పేర్లలోని ఉత్తేజం, ఉష్ణం చిత్రం పొరడలో ప్రతిధ్వనించలేదు. అందువల్ల చిత్రం చైత్రయాత్ర కాక, తీర్థయాత్రగా వుంది.

పేర్లను సార్థకం చేసిన సన్నివేశ మొకటుంది. ''లా'' కాలేజిలో చదువుతున్న తేజ తాను పుట్టిన సెటిల్మెంట్ గ్రామానికొచ్చి అచ్చటి ప్రజలను నూతన పాటలతో చైతన్యవంతులను చెయ్యటం. ''ఎన్నాళ్ళమ్మా ఈ కోణాల చీకటి'' అనిపాడుతూ, వేదన తీరాలను గమనించమని బాధితులను హెచ్చరిస్తాడు. చుట్టూ వున్న చీకటిని ఛేదించేందుకు దీపం వెలిగించవలసిన కర్తవ్యం భావిపౌరుల పై వుందని బాలలకు చీకటి బలాన్ని, వెలుగు విలువను బోధిస్తాడు. ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ఈ పాటకు మధుర సంగీతం కూర్చాడు, చక్కగా పాడాడు.

### చిత్ర సమీక్ష
✧✧
గ్రిద్దలూరు గోపాలరావు

ఇంతకూ తేజ ఈ పాటను సెటిల్మెంట్ ఉన్నో పాడటానికి ప్రబల కారణముంది. సెటిల్మెంట్ గ్రామములో వున్న సీతారాముణ్ణి ఒక సబ్ ఇనస్పెక్టర్ దొంగతనానికి పంపుతాడు. అతని భార్యను అనుభవించేందుకు యస్.ఐ ప్రయత్నిస్తాడు. ఆమె తన బిడ్డను వదలి ఆత్మహత్య చేసుకుంటుంది. ఆ బిడ్డే తేజ (నాగార్జున) సీతారాముడు తన తేజను దొంగగా మార్చటం ఇష్టం లేక ఒక వార్డను రక్షణలో వుంచి చదివిస్తాడు. ''లా'' చదువుతున్న తేజ అక్కడే చదువుతున్న అరుణ (విజయశాంతి) ప్రేమించుకుంటారు. తన పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకున్న తేజ ఉత్తేజితుడై అక్రమాల పై చైత్రయాత్ర సాగిస్తాడు. తన ఊరు చేరుకొని పోలీసు ఆగడాలు అరికట్టాడు.

జాస్త్ర వేసిన బడుకున్న నాగార్జున ఈ చిత్రంతో నటునా సామ్రాజ్యంలో మరలా చైత్రయాత్ర సాగించాడు. విజయశాంతి నాగార్జునకు సమ ఉజ్జీగా నటించింది. చంద్రమోహన్ తనికెళ్ళ భరణి ,గుంటూరు శాస్త్రి చక్కగా నటించారు. హరి అనుమోలు తన ఫోటోగ్రఫీ ఇతర విషయాలన్నిటికన్నా తన ప్రత్యేకతను నిలుపుకుంది. అకేమీ కాదని యస్.పి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం, ముఖ్యంగా నేపథ్య సంగీతం ముందు కొచ్చి తన ప్రాముఖ్యతను వెల్లడించింది.

**గుంటూరు అ.సబ్ కోర్టులో**

OS 69/82 EP 43/91

BHARAT OVERSEAS BANK LTD.
HYDERABAD
Rep. By
Manager,
Hyderabad DHR

D. GOWRI SANKHARA RAO
S/o. RangaNayakulu
A T Agraharam
GUNTUR 3 JDR

**డి.హెచ్.ఆర్ తరఫు ప్రకటన**

పై నంబరులోని డిక్రీ బాకీ వసూలు పర్చుకొనుటకు వారి పై నెంబరువ దాఖలు చేసి అమలులో 3 వ ప్రతివాదికి సేల్ నోటీసు ప్రకటన నిమిత్తం 27.12.91 తేదికి వాయిదా వేసినందున 3 వ జె.డి.ఆర్ సదరు వాయిదాకు పగలు పది గం.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొననిచో పరోక్ష మందు తీర్మానించబడునని తెల్పుకొనెది.

వాయిదా 27.12.91

బి.యస్.ఆర్.ఆంజనేయులు
అడ్వకేటు


CARRINA
CROWN-TV
With Technical assistance from NEC Japan
అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్ ఫోన్: 5428
ఇండియన్ బ్యాంక్ ఎదుట
ట్రంక్ రోడ్-నెల్లూరు

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘ కాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారుచేయబడింది

# సంస్మరణ



మా అభివృద్ధికి కారకుడు నెల్లూరు జిల్లా ప్రముఖ
మైకా మైనర్

## శ్రీ దొడ్ల నారపరెడ్డి

గూడూరు

పరమపదించి 1–12–91 తేదికి సంవత్సరము గడచింది

ప్రథమ వర్ధంతి సంధర్భములో వారి ఆత్మకు చిర శాంతిని కలుగ చేయమని భగవంతుని ప్రార్ధిస్తున్నాము

దొడ్ల సరోజనమ్మ
భార్య

దొడ్ల సుకుమార్ రెడ్డి
కుమారుడు

కుమార్తెలు
శ్రీమతి డాక్టర్ ఎన్. ఉషాకిరణ్
శ్రీమతి ఎమ్. శోభారాణి

అల్లుళ్ళు
డాక్టర్ ఎన్.ఆర్. సాయికుమార్ రెడ్డి
ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి

మరియు మనుమలు, మనుమరాండ్రు

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books Pvt. Ltd. Nellore